PLATINUM JUBILEE YEAR

స్థాపకులు నెల్లూరు వెంకట్రామానాయుడు | సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి 75 | సంచిక 14 | 2.4.2004 | శుక్రవారం | 20పేజీలు | విడిప్రతి రూ.3.00

Visit Internet Edition @ www.jaminryot.com

డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు

D.R. UTTHAMA
★★★ HOTEL

ప్రతి రోజూ వివిధ రకాల వెజ్ & నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ.160లకే

Ph 2317777 - 10 Lines

# టిఆర్ఎస్ మోహంతో కాంగ్రెస్ భస్మం!

తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ సంక్షోభంలో పడిపోయింది. టిఆర్ఎస్‌తో ఎన్నికల పొత్తు లేకుంటే ఒప్పుకోమని హఠం పట్టిన వీర తెలంగాణా కాంగ్రెసీయులు తమ సీట్లకే ముప్పు రావడంతో మూకుమ్మడిగా నిష్క్రమిస్తున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ భవితవ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తున్న ఈ పరిణామాలపై సవివర కథనం - రెండవ పేజీలో!



సభా అమర్యాదలో సమ ఉజ్జీలు 10పేజీలో



కొమ్మికి కొండంత సానుభూతి 6పేజీలో



చింతాదారిలోనే నిశ్చింతా? 5పేజీలో

చిత్తూరు నుంచి విశాఖ వరకు
నెల్లూరీయుల
రాజకీయ దురాక్రమణ 10పేజీలో

# తెలుగు సైకిల్‌ను విరగదీస్తున్న నెల్లూరు తమ్ముళ్లు

ఎవ్వరి కోసం ఎవరున్నారు
పొండిరా... పొండి
నా కాలం, కర్మం కలిసొస్తేనే రండిరా...
రండి...

ధర్మదాత సినిమాలో అక్కినేని వెలిబుచ్చిన ఆ ఆక్రోశం తెలుగుదేశం పార్టీలో ప్రత్యక్షమౌతున్నదిప్పుడు. రాష్ట్రం సంగతి ఏమో కాని - నెల్లూరు జిల్లా వరకు చూస్తే మాత్రం పరిస్థితి అంతే! నిన్నటి వరకు నేతలతో కిటకిటలాడిన ఆ ఇల్లు ఇప్పుడు వలసలతో బోసిపోయి వెలవెలపోతున్నది. నియోజక వర్గాలకు నియోజక వర్గాలే అనాథలుగా మారిపోతున్నాయి. అభ్యర్థులు దొరకని అయోమయం కొన్ని చోట్ల అయితే; పార్టీ అభ్యర్థుల ప్రక్కన తిరిగే పచ్చచొక్కా పెద్ద మనిషి కన్పించని అవమానాలు మరికొన్ని చోట్ల బాధిస్తున్నాయి. తెలంగాణాలో కాంగ్రెస్ దుర్గతికి, నెల్లూరులో తెలుగుదేశం దౌర్భాగ్య స్థితికి పెద్దగా తేడా లేదు. ఒక్క సర్వేపల్లి మినహా తతిమా పది నియోజక వర్గాలలోనూ ఆ పార్టీ కల్లోలాల నెదుర్కొంటున్నది.

అభ్యర్థుల నిర్ణయంలోని అసంతృప్తులే ఇందుకు కారణం. తెలుగుదేశంలో టిక్కెట్ల రద్దీ ఎప్పుడూ ఎక్కువే! కాని ఎప్పుడూ ఇంత వివాదాస్పదం కాలేదు. ప్రతి ఎన్నికలోనూ అసంతృప్తులు చెలరేగడం; బుజ్జగింపులు, బ్రతిమలాటలతో సర్దుబాటు కావడం ఆనవాయితీగా నడిచేది.



కాని ఈ సారి మాత్రం అసంతృప్తి, అసమ్మతి వాదులె వరూ అందుకు సిద్ధం కావడం లేదు. పార్టీతో అమీతుమీ తేల్చుకోవడానికి, వీలైతే తెగతెంపులు చేసుకొని బయట పడడానికి ఉద్యుక్తులౌతున్నారు. నిన్నటి వరకు చంద్రబాబును దేముడి వలె కొల్చి ఆరాధించిన వారు - ఆయన ఫొటోను చెప్పులతో కొట్టి, తగలబెడుతున్నారు. టిక్కెట్ల ప్రకటన జరగడమే ఆలస్యం - తిరుగుబాటు నిర్ణయాలు క్షణాలలో జరిగి పోతున్నాయి. అధిష్టాన వర్గం రాయబారాలు వినడానికి కాని; దూతలతో కనీసం మాట్లాడడానికి కాని ఇష్టపడడం లేదు.

ఈ విచిత్ర, విపరీత పరిస్థితికి ప్రత్యక్ష తార్కాణం - ఆత్మకూరు కొమ్మి లక్ష్మయ్య నాయుడి వంటి కమిటెడ్ కార్యకర్త ఏ పార్టీకైనా దొరకడం కష్టం. ఆ పార్టీలో తప్ప మరెక్కడా ఇమడలేనంతగా పార్టీతో మమేకమైనవాడు. కాని టికెట్ రాలేదని తెలియగానే వెర్రెక్కి పోయాడు. ఆయన మాటల్లో కోపం వెళ్లగక్కితే - అనుచరులు చంద్రబాబు ఫొటోను ఎగేసి తన్నారు. పటాన్ని చెప్పులతో కొట్టడం; జెండాలు, బ్యానర్లు కుప్పబోసి తగలబెట్టడం నిత్యకృత్యమై పోయింది. లక్ష్మయ్యనాయుడు ప్రక్కకు తప్పుకొంటే - ఆత్మకూరు నియోజక వర్గం మొత్తం మీద తెలుగుదేశం నిర్వీర్యమై పోతుంది.

అల్లూరులో ఆదాల ప్రభాకర్ రెడ్డి ఎంతో కాలం క్రితమే ఆ "పీడ" వదిలించుకొనివచ్చాడు. ఆయన వెంట 50 శాతం పార్టీ యంత్రాంగం వలస వెళ్లి పోయింది. నెల్లూరులో టి.రమేష్‌రెడ్డి, మునిసిపల్ ఛైర్మన్ అనురాధలు ఇండిపెండెంట్ ఆలోచనలో వున్నారు. వైటినాయుడు అలకపాన్పు ఎక్కి వున్నాడు. వీరిద్దరూ మౌనం వహించినా - టౌన్‌లో పార్టీకి జవసత్వాలు ఉడిగినట్లే లెక్క.

కావలిలో వంటేరు వేణుగోపాల రెడ్డి పార్టీకి రాజీనామా గోకి పారేశాడు. ఆ నియోజక వర్గంలో ఆయన ప్రక్కకు తప్పుకోవడం అంటే పార్టీ వ్యవస్థ శిథిలం కావడమే! కేతిరెడ్డి రామకోటారెడ్డి వంటి ద్వితీయ శ్రేణి నాయకులున్నప్పటికీ, వారి ప్రభావం టౌన్‌కు మాత్రం పరిమితం. గ్రామీణ ప్రాంతాలలో పార్టీ అనాథ!

రాపూరులో పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి రాజీనామా చేశారు. నువ్వుల మంజుల కూడా నేడో, రేపో ఆ దారిలోనే నడువబోతున్నారు. సుందర రావు యాదవ్ కాంగ్రెస్ తీర్థం స్వీకరించారు. తెలుగుదేశం అభ్యర్థి మైన్‌ఆర్‌కు కొన్ని గ్రామాల్లో జెండా పట్టుకొనే మనిషే కరవౌతున్నాడు.

గూడూరులో బల్లి దుర్గాప్రసాద్ ఆగ్రహోదగ్రులై వున్నారు. తన స్థానంలో వచ్చిన అభ్యర్థిని ఉక్కాల రాజేశ్వరమ్మ ముఖం చూడడానికి కూడా ఇష్టపడడం లేదు. దుర్గాప్రసాద్‌కు టిక్కెట్ రానప్పుడు కొడూరు శ్రీనివాసులురెడ్డి, వేమారెడ్డి సుందరరామిరెడ్డి వంటి నాయక శ్రేణికి ఎన్నికలపై ఆసక్తి నశించడం సహజం. ఇప్పుడదే జరుగుతున్నది. మాజీ మునిసి

కొరవ 19వపేజీలో

### జైపాల్‌రెడ్డి, వెంకటస్వామి, డి.శ్రీనివాస్ తమ

# స్వప్రయోజనాల కోసం పార్టీని బలిచేశారు!

అపాత్రదానం ఎప్పుడూ అనర్థ హేతువు. తెలంగాణా రాష్ట్ర సమితికి 42 సీట్లు కేటాయించడం ద్వారా కాంగ్రెస్ చేసింది అదే! దాని దుష్ఫలితం - ఇప్పటి సంక్షోభం. తెలంగాణాలోని ప్రతి జిల్లాలో తిరుగుబాట్లు తలెత్తుతున్నాయి. పదుల సంఖ్యలో నేతలు



కాంగ్రెస్ నేతల వీక్‌నెస్‌ను తన బలంగా మల్చుకొన్న టిఆర్ఎస్ చంద్రశేఖరరావు

పార్టీ నుంచి నిష్క్రమిస్తున్నారు. చాలా నియోజక వర్గాలలో స్వతంత్ర అభ్యర్థుల సమస్య తీవ్రమౌతున్నది. ఈ పరిణామాలన్నీ తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడుకు సంతోషాన్ని కలిగిస్తున్నాయి. కాంగ్రెస్ మునిగిపోతున్న పడవని నేను చెప్పలేదా అంటున్నారాయన.

టిఆర్ఎస్‌తో పొత్తు ఫలితంగా తమ సీట్లకు ఎసరు వచ్చిందని అలిగి; పొత్తును దుమ్మెత్తి పోసి, పార్టీ వదలి వెళ్తున్నా వారిలో అత్యధికులు - టిఆర్ఎస్‌తో పొత్తు లేకుంటే తెలంగాణాలో కాంగ్రెస్ బ్రతకదని గోల చేసిన వారే కావడం గమనార్హం. రాష్ట్ర పెద్ద లెవరూ పొత్తు పట్ల సుముఖత చూపక పోవడంతో, ఢిల్లీకి పరుగెత్తి రచ్చ చేసిందీ వీరేనన్నమాట మరువకూడదు. ఆ పొత్తు భస్మాసుర హస్తం వలె మారి, తమ సీట్లే గల్లంతు కావడంతో హాహాకారాలు చేస్తున్నారు. అయితే టిఆర్ఎస్ పట్ల వ్యామోహం వల్ల వారి సీట్లతో పాటు - తెలంగాణా ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీయే భస్మమయ్యే ప్రమాదం కన్పిస్తున్నది.

అసలు టిఆర్ఎస్‌తో పొత్తు అన్న అంశానికి తెరతీసిందెవరు? చర్చలు విఫలమై, చంద్రశేఖరరావు అలిగి వెళ్లినా వదలకుండా వెంటబడి అడిగినన్ని సీట్లిచ్చి, సంతోష పెట్టిందెవరు? టిఆర్ఎస్ తరపున దూతగా వచ్చిన రామ్‌విలాస్ పాశ్వాన్ సైతం బాలారిష్టాలు దాటని పార్టీకి ఇన్ని సీట్లా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు అని చెప్తూనే - 42 సంఖ్యకు ఎందుకు వప్పుకున్నారు?

ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పేవారు లేరు. చెప్పాలని ప్రయత్నిస్తే దొంగలు దొరికి పోతారు. వారు పట్టి దొంగలు కాదు - గజదొంగలు. డి.శ్రీనివాస్, వెంకటస్వామి, జైపాల్‌రెడ్డిల త్రయం ఇందుకు బాధ్యులని లోకం కోడై కూస్తున్నది. జైపాల్‌రెడ్డికి స్వతహాగా

**టిఆర్ఎస్ వ్యామోహం**
(మొదటి పేజీ వార్త)

గెల్చే సత్తా లేదు. కాని ఎప్పుడూ ఎమ్పీగా వుండడం ఆయన ధ్యేయం. టిఆర్ఎస్, కాంగ్రెస్, తెలుగుదేశంల మధ్య త్రికోణ పోటీ జరిగితే - గెలవడం కల్ల. అందుకోసం టిఆర్ఎస్‌ను మచ్చిక చేశారాయన. వెంకటస్వామి పరిస్థితి కూడా అంతే. పెద్దపల్లిలో ఆయన గెలవాలి! అందువల్ల వారిద్దరూ పొత్తుకోసం పట్టు పట్టారు. పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్ సమయస్ఫూర్తితో వ్యవహరించి, కనీసం సీట్ల సంఖ్య; స్థానాల ఎంపికలో సరైన వాదన చేసి వుంటే ఇంత నష్టం జరిగేది కాదు. కాని ఆయనకు నిజామాబాద్‌పై ఆసక్తి. కోట్లకు పడగలెత్తిన ఒక ఎన్ఆర్ఐతో ఆ లోక్‌సభ స్థానం బేరం పెట్టారు. కొందరు చెప్పడం - రెండు కోట్ల రూపాయలు చేతులు మారాయని! ఎంత వరకు నిజమో తెలియదు. ఎవరికి వారు తమ తమ స్వంత లాభం కోసం తమ పార్టీతో సర్దుబాటుకు ప్రయత్నిస్తున్నారని తెలుసుకొన్న కె.చంద్రశేఖర్ రావు కాంగ్రెస్‌ను పూర్తిగా లొంగదీసుకొన్నాడు. ఈ అన్ని సమావేశాలకు సిఎల్‌పి నేత రాజశేఖరరెడ్డి కూడా హాజరు అయినప్పటికి - ఎందువల్లనో ఆయన మౌన పాత్ర పోషించాడు. తన లక్ష్యం ముఖ్యమంత్రి కావడం కాబట్టి ఎవరితోనూ వివాదాలు అనవసరమన్న సిద్ధాంతం పాటిస్తున్నాడు రాజశేఖరరెడ్డి! ఎవరి స్వప్రయోజనాల కోసం వారు టిఆర్ఎస్ పట్ల వ్యామోహం పెంచుకొన్ని కాంగ్రెస్‌ను బలి చేశారు.

అయితే బయటకు వెళ్లే వారందరి వల్లా పార్టీకి నష్టం జరుగుతుందనుకోవడం భ్రమ. ఒక రకంగా చెప్పాలంటే ఇట్లా వెళ్లే వారిలో సగం మంది కాంగ్రెస్ లోపల వుంటేనే అధిక నష్టం! శివశంకర్-ఒక్క ఓటు తేగల్గిన శక్తి లేదు. ఆపత్కాలంలో లాయర్‌గా పని చేసిన కృతజ్ఞతతో ఇందిరమ్మ ఆయన్ని ఎమ్పీని చేసింది; కేంద్రమంత్రిగా పెంచింది. ఆ తర్వాత గవర్నర్ కూడా అయ్యాడు. కానీ పార్టీకి ఆయన చేసింది శూన్యం. కేశవరావు-మాటల పోగు. తనకంటూ ఒక నియోజక వర్గమే కాదు - ఒక్క ఓటరు కూడా లేని పెద్ద మనిషి. కోదండరెడ్డి, నమర సింహారెడ్డి తదితరులు మాటల పోగులు. వారి శక్తి ఎప్పుడో హరించి పోయింది. ఇటువంటి వారి నిష్క్రమణ వల్ల పార్టీకి పెద్ద పీడ తొలగి పోతుందన్నది



నిజామాబాద్ లోక్‌సభ సీటును కోటి లంచానికి అమ్మి భ్రష్టుపట్టిన పిసిసి అధ్యక్షుడు

కాంగ్రెస్‌వాదుల అభిప్రాయం.

అయితే కమతం రామిరెడ్డి, డి.నాగేందర్, డికె భరతసింహారెడ్డిలను పొగొట్టుకోవడం కాంగ్రెస్ చేసిన పొరపాటు. రాష్ట్ర స్థాయిలో కాని, ఢిల్లీ స్థాయిలో కాని అసంతృప్తవాదులను

తొరువ 19వపేజీలో


# పుణ్య సంస్మరణ

మాన్యుడు, మరపురాని నేత

**శ్రీ సోమిరెడ్డి రాజగోపాల రెడ్డి గారు**

కీర్తిశేషులై ఏప్రిల్ 6వ తేదీకి
21 సంవత్సరములు నిండుతాయి.
ఈ సందర్భంగా ఆ పుణ్యమూర్తిని స్మరిస్తూ....
వారి పవిత్రాత్మకు భక్త్యంజలి ఘటిస్తున్నాము.

**సోమిరెడ్డి హైమావతమ్మ** (భార్య)

కుమారులు :

**సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**
రాష్ట్ర ఆపద్ధర్మ మంత్రి

**సోమిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి**

కుమార్తెలు :

**కట్టంరెడ్డి సంయుక్త**

**కేతిరెడ్డి ఉష**



స్వర్గీయ శ్రీ సోమిరెడ్డి రాజగోపాల రెడ్డి

# వివేకాను దీవించండి - కాంగ్రెస్‌ను గెలిపించండి




Space Donated by :
కాంగ్రెస్‌పార్టీ అభిమానులు మరియు కార్యకర్తలు, నెల్లూరు.

# ఆదాల ప్రజా సేవా నిరతి - ఇద్దాం కలసి ఓట్ల హారతి

హస్తం గుర్తుకే
మన ఓటు



శ్రీమతి సోనియాగాంధీ



శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి



డా॥ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి



శ్రీ డి.శ్రీనివాస్



పేదల పెన్నిధి
నీతి నిజాయితీల సన్నిధి
ప్రగతి రథసారధి

## శ్రీ ఆదాల ప్రభాకరరెడ్డి

సర్వేపల్లి ప్రజల ఆశీస్సులతో
విజయపథాన పయనించాలని
ఆకాంక్షిస్తున్నాము.

## నామినేషన్ కార్యక్రమం

సర్వేపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శ్రీ ఆదాల ప్రభాకరరెడ్డి గారు 7.4.2004 ఉదయం నెల్లూరులోని వారి స్వగృహము నుండి ఊరేగింపుగా బయలుదేరి మధ్యాహ్నం 1.00 గం॥కు ఇందుకూరుపేట నందు నామినేషన్ దాఖలు చేస్తారు. పై కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జయప్రదం చేయ ప్రార్థన.

## 01.04.2004 నుండి 23.04.2004 వరకు ఆదాల ప్రభాకర్‌రెడ్డి గారి ప్రచార పర్యటన కార్యక్రమం

**01.04.2004**
**నెల్లూరు రూరల్**
నవలాకులతోట
కోడూరుపాడు
నారాయణరెడ్డిపేట

**02.04.2004**
**నెల్లూరు రూరల్**
అల్లీపురం
పెద్ద చెరుకూరు
గుడిపల్లిపాడు
వరుకూరు

**03.04.2004**
**టి.పి.గూడూరు**
తోటపల్లిగూడూరు
ఇస్కపాళెం
తోటపల్లి
కోవెరపాళెం
మాచర్లవారిపాళెం

**04.04.2004**
**ఇందుకూరుపేట**
ఇందుకూరుపేట
సోమరాజుపల్లి
నరసాపురం
కొరుటూరు

**05.04.2004**
**టి.పి.గూడూరు**
చిన్నచెరుకూరు
పేడూరు
సౌత్‌ఆములూరు

**06.04.2004**
**ముత్తుకూరు**
తాళ్లపూడి
పిడతాపోలూరు
మునుమూరువారిపాళెం
వరకవిపూడి

**08.04.2004**
**ముత్తుకూరు**
పంటపాళెం
ఈపూరు
దొరువులపాళెం
ముత్తుకూరు (భాగం)

**09.04.2004**
**వెంకటాచలం**
అనికేపల్లి
తిప్పవరప్పాడు
ఇడిమేపల్లి
రామదాసుకండ్రిగ

**10.04.2004**
**ఇందుకూరుపేట**
మైపాడు
రాపూరు
కొమరిక
టి.వి.కండ్రిగ

**11.04.2004**
**టి.పి.గూడూరు**
ఈదూరు
మండపం
మల్లిఖార్జునపురం

**12.04.2004**
**ముత్తుకూరు**
బ్రహ్మదేవం
పొట్టెంపాడు
పాటూరువారి కండ్రిగ
మల్లూరు
ముత్తుకూరు (భాగం)

**13.04.2004**
**ఇందుకూరుపేట**
దేవిస్‌పేట
కొత్తూరు
జంగందొరువు

**14.04.2004**
**వెంకటాచలం**
నిడిగుంటపాళెం
పుంజులూరుపాడు
గుడ్లూరువారిపాళెం
తిరుమలమ్మపాళెం
ఆత్రంవారి కండ్రిగ

**15.04.2004**
**ముత్తుకూరు**
మామిడిపూడి
కృష్ణపట్నం

**16.04.2004**
**ఇందుకూరుపేట**
పల్లిపాడు
నిడుముసలి
ముదివర్తిపాళెం
కె.యం.కండ్రిగ
కుడితిపాళెం

**17.04.2004**
**టి.పి.గూడూరు**
వెంకన్నపాళెం
కోడూరు

**18.04.2004**
**ముత్తుకూరు**
దువ్వూరువారిపాళెం
పోలంరాజుగుంట
దమ్మాయిపాళెం
నారికేళ్లపల్లి

**19.04.2004**
**నెల్లూరు రూరల్**
భక్తవత్సలనగర్

**21.04.2004**
**ఇందుకూరుపేట**
రాముడుపాళెం
జగదేవిపేట
లేబూరు
పున్నూరు

**23.04.2004**
**నెల్లూరు రూరల్**
కొండాయపాళెం

**సర్వేపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు**

# సోమిరెడ్డి కోటలో పాగా ఆదాలకు సులువు కాదు!

నలో అసంతృప్తి మాత్రం ఇంకా భగ్గుమంటూనే వుంది. అయితే అది స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి దిగేటంత దూరం వెళ్తుందా లేక సర్దుకు పోతుందా అనేది ఇప్పుడు చెప్పలేము. వైటినాయుడు కూడా తన నిర్ణయం ఇంకా ప్రకటించ లేదు. టౌన్‌లోని నాలుగు మూలలలో తన అనుచరులతో సభలు, సమావేశాలు జరుపుకుంటూ కాలక్షేపం చేస్తున్నాడు. బహుశా వైటినాయుడు ఈ సారి తిరుగుబాటు వంటి తీవ్ర నిర్ణయాలు తీసుకోక పోవచ్చు. శ్రీధర కృష్ణారెడ్డి మాత్రం అటు వంటి ఆలోచనలు చేయడు. అయితే బిజెపికి మనఃస్ఫూర్తిగా సహకరిస్తాడా అన్నది సందేహం. వీరు ముగ్గురి నిర్ణయాలపై సురేష్‌రెడ్డి ప్రచారం జోరు ఆధార పడి వుంటుంది.

ఆనం వివేకానందరెడ్డికి ఈ సారి పెద్దగా అసంతృప్తులు లేవు. ఒక్క సందాని బాష మాత్రమే గడబిడ సృష్టిస్తున్నాడు. టౌన్‌లోని అన్ని వర్గాలు ఆయనకు సహకరిస్తున్నాయి. అయితే సురేష్‌రెడ్డి వలె ఆయనకు పార్టీ అండ తక్కువ. స్వంత పోరాటం చేయవలసిందే. టౌన్‌లోని అనువణువుతో వ్యక్తిగా మమేకత కల్గి వుండడం వల్ల అది పెద్ద కష్టం కాక పోవచ్చు. ప్రతి మారుమూల ప్రదేశంలో కూడా వివేకాకు స్వంత సైన్యం వుంది. పిలిస్తే చాలు - వారు రంగంలోకి దూకేస్తారు.

### సివి పగ్గాలు త్రెంచుకొని దూకుతున్న కాంగ్రెసీయులు?

సర్వేపల్లిలో, ఎన్నికల సమరం హోరా హోరీగా ప్రారంభమైంది. మంత్రి చంద్రమోహన్‌రెడ్డి - రాజకీయంగా పాతుకు పోయిన నియోజక వర్గమది. గతంలో రెండు సార్లు ఇక్కడ నుంచే గెల్చారాయన. ప్రతి గ్రామం తెలుసు, ప్రతి మనిషితో పరిచయం వుంది. సమరానికి అవసరమైన ధన కనక వస్తు వాహనాలు; గజ, తురగాది చతురంగ బలాలకు లోటు లేదు. అధికారం చేతిలో వుంది. అధికారులపై అదుపు వుంది. ఏ రకంగా చూసినా చంద్రమోహన్‌కు సర్వేపల్లిలో ఎన్నికలు నడిపించడం మంచినీళ్ల ప్రాయం.

**నియోజకవర్గాల వారీ రివ్యూ**
(5వ పేజీ తరువాత)

ఆదాల ప్రభాకరరెడ్డికి అన్నీ కొత్త. పైగా అభ్యర్థిత్వంలోనే స్పష్టత లేని సమస్య. రెండు నెలల క్రితం పార్టీలో చేరిన రోజు నుంచే తాను సర్వేపల్లిలో పోటీ చేస్తానని తెలుసు. కాని, ఆ సంగతి తనంతట తానుగా బయటకు చెప్పలేక పోయాడు. ఇక్కడ అభ్యర్థిని నేనే అని ప్రకటించి మరీప్రచారం చేసుకోలేక పోయాడు. అదే సమస్యలో సివి శేషారెడ్డి మరొక ప్రక్క సర్వేపల్లి నాది; టిక్కెట్ నాకే అని నాలుగు రోజులకొక సారి చెప్పేవాడు. దానితో కాంగ్రెస్ వాదులలో అయోమయం. ఈ సందిగ్ధాలు తొలగి పోవడానికి ఇన్నాళ్లు పట్టింది. ఈ నియోజక వర్గంలో కాంగ్రెస్ యంత్రాంగం సమస్తం సివి శేషారెడ్డి స్వాధీనంలో వుంది. పాతికేళ్ల అనుభవం అది. ఆయన ఒక ప్రక్క పగ్గాలు లాగి పెట్టి వున్నా, వారిని తన వైపుకు తెచ్చుకోవడానికి ప్రభాకర్‌రెడ్డి ఏమి తంటాలు పడ్డాడో ఆలోచించుకోవచ్చు. అయితే ఆయన అదృష్టం - తటపటాయింపు తొలగగానే కాంగ్రెస్ వాదులు తమంతట తాముగా తరలి వచ్చేశారు. అది ప్రభాకరరెడ్డి మీద అభిమానం వల్ల కాదు - చంద్రమోహన్‌రెడ్డి పట్ల ద్వేషంతో! ఆ కొండను ఈ పొట్టేలు అయితే ఢీ కొనగలదన్న నమ్మకం కల్గడమే ఆలస్యం - నిద్రాణంగా వుండిన కాంగ్రెస్ యంత్రాంగం జూలు దులిపి, గర్జించింది.

సి.వి.శేషారెడ్డి ఎందువల్లనో వారిలో ఆ విశ్వాసం కల్పించలేక పోయాడీసారి. ఆరేడు నెలల నుంచి సర్వేపల్లిలో ఆయనైతే కష్టం అన్న ప్రచారం ఉధృతంగా సాగింది. అభ్యర్థులుగా రకరకాల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. దురదృష్టకరమైన విషయమది. కాని రాజకీయాలలో అప్పుడప్పుడు అట్లా జరిగిపోతుంటుంది; ఎవరూ ఏమీ చేయలేరు.

శేషారెడ్డి గారు ఈ నాటికీ ప్రక్కకు తప్పుకోలేదు. అందరికంటే ముందుగా నామినేషన్ సైతం వేశారు. ఆయన అట్లనే కొనసాగితే ప్రభాకరరెడ్డికి పెద్ద చిక్కే! ఒక వంక కాంగ్రెస్ అలుకలు సర్దుకుంటూ, మరొక ప్రక్క చంద్రమోహన్‌రెడ్డి ఎత్తులకు కాచుకోవాలి! అయితే - ఆనం రామనారాయణరెడ్డి, జె.కె.రెడ్డి, వంటి అతిరథులొక ప్రక్క; తిక్కవరపు చంద్రయ్య, వేమారెడ్డి శ్యామసుందరరెడ్డి, పోట్లపూడి సుధీర్ వంటి మహారథులు మరొక ప్రక్క చేరి లోపాలు సవరిస్తున్నారు. దానితో సమరం ఉధృతమైంది. చంద్రమోహన్‌రెడ్డి గ్రామ గ్రామంలో, ఇల్లిల్లు తిరుగుతున్నాడు. ఆ యాతనకు ఆయన ముఖం పీల్చుకొని పోతున్నది. ప్రభాకరరెడ్డి నడక మొదలెట్టాడు; రాజకీయ మమకారంతో సుఖంగా వుండాల్సిన ప్రాణాన్ని కష్టపెట్టుకొంటున్నారిద్దరూ!

ఇప్పుడిప్పుడే చంద్రమోహన్‌రెడ్డి వైపు నుంచి అసంతృప్తులు బయట పడడం ప్రారంభించారు. నిడిగుంటపాళెం, కోడూరు గ్రామాలలో రెండు బలీయ కుటుంబాలు ప్రభాకరరెడ్డితో చేతులు కల్పినట్లు వార్త. ఆయన నామినేషన్ వేసి, సి.వి.శేషారెడ్డి విషయంలో స్పష్టత ఏర్పడితే ఈ వలసలు ఇంకా పెరగవచ్చు.

# కావలికి అభ్యర్థేలేని అయోమయం!

### ఎగతాళిపాలైన వంటేరు - అభ్యర్థి దొరకక బేజారు!

కావలి నియోజక వర్గంలో తెలుగు దేశం పార్టీ పరిస్థితి కుక్క చింపిన విస్తరి చందంగా వుంది. ఎవరికీ పట్టని అనాథగా దిగేడుస్తున్నది. మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. అది లాంఛనప్రాయం మాత్రమే. అంతకు రెండు నెలల క్రితం నుంచి ఆయన అంటీముట్టనట్లు వుంటున్నారు. రాజకీయ వైరాగ్యం ప్రదర్శిస్తున్నారు. మళ్లీ పోటీ చేయడానికి సిద్ధమై లారీ లోడు ప్రచార సామగ్రితో జనవరిలో కావలికి వచ్చిన వంటేరు - ఆ తర్వాత తాను అయోమయంలో పడి, పార్టీని అందులోకి నెట్టేశాడు. స్థానిక నేతలంతా తనను వ్యతిరేకించడం, చంద్రబాబు సైతం దూరం పెట్టే సూచనలివ్వడంతో విరక్తి జనించింది! అప్పటి నుంచి ఆయన కావలికి ముఖం చాటేశాడు. రెండు వారాల క్రితం తన అనుచరులందరినీ మద్రాసుకు పిలిపించి వేదాంతం వల్లించారు. వ్యాపారం వదులుకొని రాజకీయానికి వస్తే అవమానాలు తప్ప ఏమీ మిగల లేదని; ఎవరికీ అన్యాయం చేయని తనకు అందరూ అన్యాయం చేశారని వాపోయారు. ఆ తర్వాత ఒక వారానికి పార్టీకి రాజీనామా చేశారాయన. అయితే ఇప్పుడు మళ్లీ రాజీనామా ఉపసంహరణ ఆలోచన చేస్తున్నాడట. ఈ ఊగిసలాటలో ఎగతాళి ప్రాయమై పోయింది ఆయన రాజకీయం.

మరొక ప్రక్క, కావలిలో ఎవరిని అభ్యర్థిగా నిలపాలో తేలక తలపట్టుకొంటున్నాడు చంద్రబాబు. ట్రాన్స్‌పోర్టు అధిపతి కనపర్తి మాల్యాద్రినాయుడు సతీమణి నిర్ణయమైనట్లు ప్రచారం జరిగింది. కాని ఆ పేరు ప్రక్కన పెట్టి హైదరాబాద్ గ్లోబల్ ఆస్పత్రి రవీంద్రనాథ్ మరదలు; కేతిరెడ్డి రామకోటారెడ్డి సతీమణి తదితర పేర్లు పరిశీలిస్తున్నారు. ఈ పరిణామాలతో కార్యకర్తలు, స్థానిక నేతలు బేజారెత్తి పోతున్నారు. జనానికి కన్పడకుండా ముఖం చాటేస్తున్నారు. వారి ఫోన్లు సైతం మూగబోయాయి. తెలుగు నేతలు కన్పడుట లేదు అని ప్రకటనలు ఇవ్వాల్సినట్లుంది పరిస్థితి.



రాపూరులో తెలుగుదేశం పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేస్తున్న ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి ప్రక్కన పాపకన్ను రాజశేఖర్‌రెడ్డి, రావుల అంకయ్య గౌడ్ తదితరులున్నారు.

కాంగ్రెస్ పరిస్థితి కూడా మెరుగ్గా ఏమీ లేదు. ఇక్కడ మాగుంట పార్వతమ్మ గారిని అభ్యర్థిగా నిలబెట్టాలని కాంగ్రెస్ నిర్ణయం. అయితే మాజీ ఎమ్మెల్యే కలికి యానాదిరెడ్డికి అది మ్రింగుడు పడడం లేదు. తోక తొక్కిన త్రాచువలె లేస్తున్నారాయన. నామినేషన్ కూడా వేసేశాడు. పార్టీని ధిక్కరించి, తన బలం చూపాలన్న పథకంలో వున్నట్లున్నారు. అయితే కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు అందుకు తానాతందాన అనే పరిస్థితి లేదు. అధికారికంగా తన పేరు ప్రకటితమయ్యే వరకు కావలికి రాకూడదని పార్వతమ్మ గారి ఆలోచన. ఆమె కావలిలో అడుగు పెడితే యానాదిరెడ్డికి

తరువాయి 12వ పేజీలో



బి.ఎమ్.ఆర్.కి ఓటు
అల్లూరు ప్రగతికి చోటు

ఆక్వా వ్యాపార రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి
రాజకీయ రంగంలో తొలిమెట్టుగా అల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేస్తున్న
మా సోదర సమానులు **శ్రీ బీదా మస్తాన్‌రావు** గారు
05.04.2004 సోమవారం అల్లూరు ఎం.డి.ఓ. కార్యాలయంలో నామినేషన్ వేస్తున్న
శుభ సందర్భంగా వారికి మా హార్థిక శుభాకాంక్షలు తెలుపుతూ
త్వరలో జరుగుతున్న ఎన్నికల్లో వారికి విజయం చేకూరాలని ఆశిస్తూ...



**ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి**
తెలుగుదేశం నాయకులు
బుచ్చిరెడ్డిపాళెం


అతిరథ మహారథులకు స్వాగత సుమాంజలి
వాజ్‌పాయ్ నాయకత్వంలో
భరతమాత వెలిగిపోతోంది.
వెంకయ్య నేతృత్వంలో
భారతీయ జనత మెరిసిపోతోంది.
చంద్రబాబు సారధ్యంలో
స్వర్ణాంధ్ర కల నిజం కాబోతోంది.
లోక్‌సభ - అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి
దక్షిణాదిన తొలిసారిగా
సమరశంఖం పూరించేందుకు
ఈ నెల 3వ తేది, శనివారం
నెల్లూరుకు రానున్న అగ్రనేతలకు
స్వాగతం - సుస్వాగతం
బొల్లినేని కృష్ణయ్యనాయుడు
ఆత్మకూరు నియోజకవర్గ బి.జె.పి. అభ్యర్థి
Advertisement Sponsored by : P. Giri Naidu, Nellore.
Design : Giri Graphics, 94405 29747







## సింహపురి అభివృద్ధి ప్రదాత - మహాశక్తి భారత్ విధాత

## స్వర్ణాంధ్ర సారథ్యకర్తల సంగమం

## మన జిల్లా చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం

మన జిల్లా సమగ్రాభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి పథకాలకు నిధులను మంజూరు చేయిస్తూ అత్యధిక సంఖ్యలో మంత్రులను మన జిల్లాకు రప్పించి మొన్న ఉపప్రధాని చేతుల మీదుగా కోట్లాది రూపాయల అభివృద్ధి సంక్షేమ మహోత్సవం నిర్వహించి ఇప్పుడు సాక్షాత్తు భారతప్రధానిని, మన ప్రియతమ నాయకుడు శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడుగారు మన జిల్లాకు తీసుకువస్తున్న శుభవేళ...

అభివృద్ధి ప్రదాత - ఆరాధ్యనేత

**శ్రీ అటల్‌బిహారి వాజ్‌పాయ్ గారికి**

సింహపురి ముద్దుబిడ్డ - శక్తిశాలి భా.జ.పా నిర్మాత

**శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు గారికి**

స్వర్ణాంధ్ర సాకార కర్త - తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు

**శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి**

## మా హృదయపూర్వక స్వాగతం

భారతీయ జనతాపార్టీ-నెల్లూరు

**బహిరంగ సభ : ఎ.సి. స్టేడియం, నెల్లూరు. 3వతేది సా॥ 3 గం॥లకు, ముఖ్యనాయకుల ప్రసంగం ముచ్చటగా ముఖార విందంగా విందాం. వేలాదిగా తరలి రండి.**

# మహానేతల సంగమం - అందరికీ స్వాగతం



శ్రీ ఎ.బి.వాజ్‌పేయి



శ్రీ ఎం.వెంకయ్య నాయుడు



శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు

సుసంపన్న భారత్ వాజ్‌పేయి లక్ష్యం

స్వర్ణాంధ్ర స్వప్నం చంద్రబాబు ధ్యేయం

నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధి వెంకయ్య ఆశయం

ఈ ముగ్గురు మహా నేతల సంగమం

అపురూపం - అపూర్వం.

అందరికీ ఇదే మా స్వాగతం!

## నామినేషన్ కార్యక్రమం

5.4.2004తేది మధ్యాహ్నం 12.15 గంటలకు నామినేషన్ సమర్పణ కోసం నెల్లూరు కస్తూరిదేవి విద్యాలయం నుండి ర్యాలీ ప్రారంభమై కలెక్టర్ ఆఫీసు వరకు కొనసాగుతుంది. భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పై కార్యక్రమంలో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయ ప్రార్థన.



కె. బాలకొండయ్య

నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి

Sponsored by Dist. BJP, Nellore

# పరసా రత్నంకు విజయం - సూళ్లూరుపేటకు శుభోదయం





స్వర్గీయ ఎన్.టి.రామారావు



శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు

సైకిల్ గుర్తుకే మన ఓటు

సామాన్యులలో సామాన్యుడు

అభివృద్ధి పనులలో అసమాన్యుడు

అసాధ్యాలను సుసాధ్యం చేయగల సమర్థుడు

మనందరికీ అభిమాన పాత్రుడు

**శ్రీ పరసా రత్నం** గెలుపు

సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రగతికి మరో మలుపు

... సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు

Space donated by Sullurpet Mandal Telugu Desam Committee

# పేదల కోసం సోమిరెడ్డిని గెలిపిద్దాం


స్వర్గీయ ఎన్.టి.రామారావు


శ్రీ ఎ.బి. వాజ్‌పాయి


శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు


శ్రీ ఎం.వెంకయ్య నాయుడు


స్వర్గీయ సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

సైకిల్ గుర్తుకే మన ఓటు



సర్వేపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా సాగునీరు, త్రాగునీరు, రహదారులు, మహిళా సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పనలో అనితర సాధ్యమైన విజయాలను సాధించిన ప్రజాసేవాతత్పరుడు, మన నేత **శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**.

50 ఏళ్లలో జరగని అభివృద్ధిని ఐదేళ్లలో చేసి చూపించిన ఘనకీర్తి మన నేత స్వంతం. ఆయన నాయకత్వం మనకి గర్వకారణం. అందుకే మరో దఫా ఆయనను విజయ మాలతో స్వాగతిద్దాం - దిగ్విజయీభవ అని దీవిద్దాం.

## నామినేషన్ కార్యక్రమం

5.4.04తేది ఉదయం అల్లీపురం నుంచి ఊరేగింపుగా బయలుదేరి 12గంటలకు ఇందుకూరుపేటలో నామినేషన్ దాఖలు చేస్తారు. పై కార్యక్రమంలో వేలాది మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయ ప్రార్థన.

**...సర్వేపల్లి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు**

# ప్రజా సేవలో లేరు ఎల్లసిరికి సాటి


స్వర్గీయ ఎన్.టి.రామారావు


శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు

సైకిల్ గుర్తుకే మన ఓటు



పదవిలో వున్నా లేకున్నా ప్రజల మనిషి
సమస్యల పరిష్కారం కోసం పోరాడే మనిషి
'ఎల్లసిరి' మన నియోజకవర్గ ప్రగతికి సిరి
విజయ హారతులతో స్వాగతిద్దాం
నియోజకవర్గ అభివృద్ధికి సాయపడదాం

**... రాపూరు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు**

Space donated by Rapur Mandal Telugu Desam Committee



# పేదల సేవకు బీదా పయనం ప్రారంభం!



## ప్రియమారా పలుకుదాం స్వాగత దీవెనలు!

అల్లూరు శాసనసభ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి

## శ్రీ బీద మస్తాన్ రావు

ఎన్నికల ప్రచారయాత్రతో, ప్రజాసేవా సంకల్ప యాత్ర ప్రారంభిస్తున్నారు.





## 5వ తేది నామినేషన్

2004 ఏప్రెల్ 5తేది మధ్యాహ్నం
1 గంట నుంచి 3 గంటల మధ్య
నామినేషన్ సమర్పణ కోసం
అల్లూరు మార్కెట్ యార్డ్ నుంచి ర్యాలీ
ప్రారంభమౌతుంది!
పోలేరమ్మ గుడిలో పూజ అనంతరం
ఎండిఓ ఆఫీసు వరకు కొనసాగుతుంది!
తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు
వేలాదిగా పాల్గొని జయప్రదం చేయ ప్రార్థన.

## కదం తొక్కుతూ కదలి రండి - గొంతెత్తి జయం పల్కండి!

Advertisement sponsored by T.V.Vasanth Kumar Reddy, Nellore.

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.